# మైనార్టీల సంక్షేమం పట్టని రేవంత్



సమావేశంలో మాట్లాడుతున్న హోం శాఖ మంత్రి మహమూద్ అలీ



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- దేశంలో సెక్యులర్ సీఎం కేసీఆర్
- ముస్లింల మనోభావాలు దెబ్బ తీసిన కాంగ్రెస్
- హోం శాఖ మంత్రి మహమూద్ అలీ
- కులాలు, మతాల పేరిట చిచ్చుపెట్టే వారితో జాగ్రత్త
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 24 : దేశంలోనే సెక్యులర్ సీఎం కేసీఆర్ అని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు మహమూద్ అలీ, డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. అంతకుముందు షాషాబ్‌గుట్ట, మోటర్‌లైన్ మసీదు వద్ద జుమా నమాజు అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షాషాబ్ గుట్ట దర్గాలో దర్గా పీఠాధిపతి సయ్యద్ రజాక్ షా ఖాద్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ హయాంలో మైనార్టీలకు జరిగిన సంక్షేమాన్ని ముస్లిం మైనార్టీలకు వివరించారు. అనంతరం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. ప్రతిపక్ష నాయకుడు రేవంత్‌రెడ్డికి మైనార్టీల మనోభావాలు ఏమాత్రం పట్టవని.. ఓ మైనార్టీ సోదరుడు ఓ సభలో రేవంత్‌రెడ్డికి టోపీ పెట్టడానికి వస్తే తీసేశారన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాత్రం సెక్యులర్ భావజాలంతో మైనార్టీలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ అభివృద్ధికి కావాల్సిన నిధులను కొట్లాడి తెచ్చుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. సీఎం కేసీఆర్‌కు మహబూబ్‌నగర్ అంటే ఎంతో అభిమానమన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకొని పదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిచేలా కృషి చేశారన్నారు. గంగా జమున తెహజీబ్ అంటే తెలంగాణ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసి కృషి చేస్తున్న ఘనత మనదేనన్నారు. స్థానికంగా మైనార్టీలకు అన్ని విధాల ప్రాధాన్యమిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూశారు

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్

గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసిందని మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మైనార్టీల అభ్యున్నతికి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నదన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆరు మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలు మారి అభ్యర్థులు కుల, మత రాజకీయాలు చేస్తారని తెలిపారు. కుల, మతాలను రెచ్చగొట్టిన వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పదేండ్లలో మహబూబ్‌నగర్‌లో జరిగిన అభివృద్ధి కంటి ముందు కనిపిస్తుందని తెలిపారు. మైనార్టీలు మనస్ఫూర్తిగా బీఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలబడినందుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ మసిఉల్లా, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, బీఆర్‌ఎస్ నాయకుడు సయ్యద్ ఇబ్రహీం, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహమాన్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌హాది, ఎంఐఎం నాయకులు జాబెర్, జాకీర్, సాదత్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడు అన్వర్ పాషా, బీఆర్‌ఎస్ నాయకులు మోసిన్‌ఖాన్, మహమూద్‌అలీ, మహ్మద్ ఇక్బాల్, వాహేద్‌తాజ్, మఖ్బూల్, రహీం, సమద్ ఖాన్, తఖి, హఫెజ్ ఇద్రీస్, హకీం, సుల్తాన్, మోసిన్, మతపెద్దలు మౌలానా ఫైజోద్దీన్, మౌలానా మొసిన్ పాషా ఖాద్రీ, సాధిక్, జావిద్, ఇమ్రాన్, ముజంమిల్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్ రావాలి

- ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, నవంబర్ 24 : అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలంతా కలిసి ఘన విజయం సాధించేందుకు కృషి చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని సల్లోనిపల్లి, హన్వాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు డప్పుచప్పుళ్లు, పువ్వులు చల్లుతూ స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం 24గంటల కరెంటు ఉచితంగా అందిస్తే రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3గంటల కరెంటు సరిపోతుందని అంటున్నాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూటకో పార్టీ గడికో జెండా మోసే వ్యక్తికి ఓటు ఎలా వేస్తారన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు పాత కలెక్టరేట్ స్థానంలో అధునాతమైన వెయ్యి పడకల దవాఖానను నిర్మిస్తున్నాం. భూత్పూర్ నుంచి చిన్నదర్‌పల్లి గ్రామం వరకు బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. హన్వాడలో దళితుల భూములను ఫుడ్‌పార్కు కోసం భూములను తీసుకునేదిలేదని, వారికి చిన్న నష్టం జరిగినా తనదే బాధ్యత అన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలకు మోసపోవద్దు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా కార్పొరేట్ చికిత్స అందిస్తాన్నారు. పతి గ్రామంలో ఎంతో అభివృద్ధి చేశా మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తాన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, సర్పంచులు రేవతి, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీలు కల్పన, సత్యమ్మ, పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాజుయాదవ్, నాయకులు కొండ లక్ష్మయ్య, జంబులయ్య, వడ్లశేఖర్, నరేందర్, బాలయ్య, బసిరెడ్డి, రమణారెడ్డి, మన్నాన్, సత్యం, శ్రీనివాసులు, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనసంద్రమైన హన్వాడ

# గ్యారెంటీలను నమ్మితే మోసపోవుడే..

- కర్ణాటకలో లేని వాటిని ఇక్కడెలా అమలుచేస్తరు..?
- ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు
- దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాల అమలు
- భూగర్భ, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 24 : కర్ణాటకలో లేని గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఎలా అమలుచేస్తుందని భూగర్భ శాఖ మంత్రి మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ అని అన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పది మందికి సేవచేయడం కోసం ఐదేండ్ల నుంచి నిత్యం అందుబాటులో ఉంటున్నాడన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మితే మోసపోవడం తప్పా వేరే దారి లేదన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఓటమి భయంతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. బీఆర్‌ఎస్ సర్కారు గతంలో ఇచ్చిన హామీలనే కాకుండా.. ఇవ్వని వాటిని కూడా నెరవేర్చి దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మంత్రి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రామకృష్ణ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు హన్మంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వర్షాన్ని సైతం లెక్కచేయకుండా
ప్రచారం చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఖతమే..

- కేసీఆర్ గెలిస్తేనే రైతులు సురక్షితం
- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డిని గజ మాల వేస్తున్న నాయకులు

దామరగిద్ద, నవంబర్ 24 : మాయమాటలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కరెంటు ఖతమే.. మళ్లీ పాత కథే అవుతుందని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కానుకుర్తి, దామరగిద్ద గ్రామాల్లో ఎమ్మెల్యే రోడ్‌షో నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కానుకుర్తిలో రోడ్‌షో నిర్వహించి ప్రజలను ఓట్లు అడిగారు. అనంతరం దామరగిద్దకు వచ్చిన ఎమ్మెల్యేను గ్రామ పంచాయ తీ వద్ద ఆయన అభిమానులు, కార్యకర్తలు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తుందని, రాష్ట్రంలో ఏలాంటి అభివృద్ధి జరుగదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే దామరగిద్దకు నెల రోజుల్లో డిగ్రీ కళాశాల మంజూరి చేయిస్తానని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ దవాఖానను 30 పడకల ఆసుపత్రిగా మారుస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ భీమయ్యగౌడ్, ఎంపీపీ బక్క నర్సప్ప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, సర్పంచ్ ఆశమ్మ, జిల్లా పరిషత్ సభ్యురాలు లావణ్య, పట్టణ అధ్యక్షుడు అశోక్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఆశన్న, నాయకులు శెట్టి శ్రీనివాస్, చంద్రకాంత్, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

# బీఆర్‌ఎస్‌పై అభిమానంతో ఉచిత కటింగ్

- ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి మద్దతుగా 25, 26వ తేదీల్లో నిర్వహణ

నారాయణపేట, నవంబర్ 24 : నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మూడోసారి విజయం సాధించాలని కోరుతూ ఓ అభిమాని రెండు రోజులపాటు ఉచితంగా కటింగ్, షేవింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. నారాయణపేట మున్సిపాలిటీలో 18వ వార్డుకు చెందిన శ్రీకాంత్.. బీఆర్‌ఎస్, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి వీరాభిమాని. బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడిగా ఉన్న శ్రీకాంత్.. బాహుబలి హేర్‌స్టైల్ పేరిట కటింగ్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఎమ్మెల్యేపై ఉన్న అభిమానంతో ఈ నెల 25, 26వ తేదీల్లో ఉచితంగా కటింగ్, షేవింగ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు శ్రీకాంత్ తెలిపారు. కౌన్సిలర్ గురులింగప్ప ఉచితంగా కేటాయించిన స్థలంలో కటింగ్ చేస్తానన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీసీబంధు ద్వారా తనకు రుణం అందించి ఆదుకున్నదన్నారు.



ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డితో అభిమాని శ్రీకాంత్